# నవభూమి

## జిల్లా అనుబంధం

19 ఆగస్టు,2025 మంగళవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in






## రూ.22 కోట్ల అభివృద్ధి పనులకు

# మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**ఇల్లెందు ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు నియోజకవర్గంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృతంగా పర్యటించి, రూ.22 కోట్ల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

టేకులపల్లి మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ చేపడుతున్న కోక్యా తండా నుండి పాత తడికలపూడి వరకు 1.25 కోట్ల రూపాయలతో బీటీ రహదారి, థవుర్యా తండా నుండి కోక్యా తండా వరకు 1.45 కోట్ల



రూపాయలతో బీటీ రహదారి, థవుర్యా తండా నుండి పాత తడికలపూడి వరకు లక్ష్మీపురం వద్ద రూ. 83 లక్షల వ్యయంతో స్లాబ్ కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతతండా నుండి రాంపురం వరకు2.5 కోట్ల రూపాయలతో హై లెవల్ వంతెన నిర్మాణానికి పేట్రంచేలక వద్ద రెండు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి, కిష్టారం గ్రామంలో పీఆర్ రోడ్ నుండి స్మశానవాటిక వరకు హై లెవల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.

ఇల్లందు మండల పరిధిలో మేడికుంట నుండి రామచంద్రాపురం రహదారిపై వాగు వద్ద ఆరు కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవల్ వంతెన, ఇల్లందు పట్టణంలోని జె.కె. కాలనీలో రూ.1.56 కోట్లతో మినీ స్టేడియం అభివృద్ధి పనులు మరియు సౌకర్యాల కల్పనకు పనులకు, శంకుస్థాపన చేశారు. రహదారులు మరియు



భవనాలు శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని లలితాపురం గ్రామంలో ఖమ్మం%-%ఇల్లందు రహదారి విస్తరణ, డివైడర్లు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు రూ.3.5 కోట్ల వ్యయంతో పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కి కట్టుబడి ఉందని, ముఖ్యంగా రహదారులు, వంతెనలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రజలకు శాశ్వత సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి రవాణా సౌకర్యాలు అత్యంత కీలకమని, ఈ దిశగా రోడ్లు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లాలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి రాబోతున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీరాజ్ ఈఈ



శ్రీనివాస్, ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లిలో అభివృద్ధి పనులకు

# మంత్రి పొంగులేటి శంకుస్థాపన

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- టేకులపల్లిలో అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాన



**టేకులపల్లి, ఆగష్టు 18 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలంలోని రాంపురం, కోక్యతండా, పెట్రాంచెలక, క్రిష్టారం గ్రామాల్లో హైలెవల్ బ్రిడ్జిలు, బీటీ రోడ్లకు రూ.11కోట్ల వ్యయంతో సోమవారం తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గ్రామాల్లోని లబ్దిదారులకు పంపిణీ చేశారు. శంకుస్థాపన చేసిన బ్రిడ్జిలు, రోడ్లను త్వరగా నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, మల్లేశ్వరి, నవీన్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, భద్రు, బండ్ల రజినీ, మధురెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్, శ్రీను, బొడ్డు అశోక్, చందర్ సింగ్, అజ్మీర శివ, మూడ్ సంజయ్, ధర్మయ్య, పెరుగు వెంకన్న, సుభాష్ చంద్ర బోస్, కోటేశ్వరావు, లక్ష్మయ్య, మురళీ, బానోత్ సరోజినీ, సరిలాల్, ముచ్చా సుధాకర్, విజయ్, సక్రు, భూక్యాశంకర్, భూక్యా ఈశ్వర్, మూడ్ గణేష్ పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం
- లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం
- 21న బెండాలపాడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం
- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

5



## నేడు వరల్డ్ ఫోటోగ్రఫీ డే





మేఘవృతంతో నీలికొండల పసిడి పంటల మధ్య గడ్డిని మేస్తున్న పశువుల దృశ్యం, ఫోటోగ్రాఫర్: గురిజాల నారాయణరావు తల్లాడ

## టేకులపల్లిలో రిమ్స్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ ప్రారంభం





**టేకులపల్లి ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండల కేంద్రంలో పోలిస్ స్టేషన్ ఎదురుగా రిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను సోమవారం తాళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులతో ఏజెన్సీ ప్రాంతంలో రిమ్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గిరిజన ప్రాంతంలోని ప్రజలు ఇక్కడ 24గంటల సేవలను ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిమ్స్ హాస్పిటల్లో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, చిన్నపిల్లలు వైద్యులు, ప్రసూతి వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించానున్నారని తెలిపారు. టేకులపల్లి మండల ప్రజలందరూ రిమ్స్ హాస్పటల్ సదుపాయాలను చదివినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ నరేష్, మౌనిక, శంషాద్ బేగం, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు వినోద్ రైనా, మౌలానా, టేకులపల్లి గ్రామస్తులు బాలాజీ ధారవత్, పూల్సింగ్, రవి, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

## హత్య కేసులో జీవిత ఖైదు

**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్ట్ 18:** హత్య కేసులో రఘునాథపాలెం మండలం కోటపాడు చెందిన బాలంటూ నాని (22 సం,,) కు జీవిత ఖైదు విధిస్తూ.. రెండవ అదనపు జిల్లా, సెషన్ కోర్ట్ న్యాయమూర్తి వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మద్యానికి అలవాటు పడిన నిందుతుడు బాలంటూ నాని అదే గ్రామానికి చెందిన తేలూరి రమేష్ అనే వ్యక్తిని డబ్బుల కోసం బెదిరించాడు. ఇవ్వకపోయే సరికిమనస్సులో కక్ష పెంచుకున్నాడు. ఆదునుకోసం ఎదురుచూసిన నాని హత్య చేసేందుకు 2023 జనవరి 12 న కూరగాయలు కోసే కత్తి తో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తేలూరి రమేష్ ను చికిత్స నిమిత్తం స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతిని సోదరుడు తేలూరి వీరబాబు ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం 41/24 ,క్రైం నం 17/23 , యూ/ఎస్ 302 ఐపీసీ కింద రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాపు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కు సహకరించిన ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ ఏం.శ్రీనివాస్, ఉస్మాన్ షరీఫ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్ కోర్టు కానిస్టేబుల్ యు. సాంబశివ రావు కోర్టు లైజన్ ఆఫీసర్ కె.శ్రీకాంత్ (ఎస్సై) హెూంగార్డ్ ఆఫీసర్ ఎండీ యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా అభినందించారు

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి
- సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ చంద్రశేఖర్



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 18 నవభూమి:** మండలంలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటితరానికి, మనందరికీ ఆదర్శనీయుడు
- గీత కార్మిక సంఘం నాయకులు






**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 18 నవభూమి:** గౌడ జాతి ముద్దుబిడ్డ, బడుగు, బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని, నేటి తరానికి,మనందరికీ ఆదర్శనీయుడని అశ్వారావుపేట గౌడ సంఘం ఈత కార్మిక నాయకులు అన్నారు.అశ్వరావుపేట గౌడ సంఘం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అశ్వారావుపేట మండలం గౌడ బజార్ లోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అశ్వారావుపేట గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సాంబశివరావు గౌడ్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సాంబశివరావు గౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవిందా) మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద,బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని, నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో మైనం రామకృష్ణ, తాళం సూరిబాబు, నాయుడు శ్రీను, మోరల దుర్గారావు, ఆరేపల్లి ముసలయ్య, ఎమ్.వెంకన్న, ఏ.గోవిందరాజు, వి.భగవన్నారాయణ, బి.నాగరాజు, ఏ.జగదీష్, వి.శ్రీనివాస్, వి.సుబ్రహ్మణ్యం. బి.ఆంజనేయులు, పి.దుర్గారావు, శివ, వెంకట సత్యనారాయణ( గణపతి) తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రా నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు18:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం లోనికి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్ లారీని మండల పరిధి లోని మీనవోలు గ్రామం వద్ద సోమవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై ఎం రమేష్ బాబు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన లారీ ఓనర్ డ్రైవరు అయిన పిట్ల సాంబయ్య,వైరా గ్రామానికి చెందిన కాకాటి వినోద్ కుమార్ లు కలిసి పెనమలూరు మండలం తోట్ల వల్లూరు గ్రామం నుండి అక్రమంగా టిప్పర్ ద్వారా ఇసుకను తెలంగాణకు తరలిస్తుం డగా మీనవోలు గ్రామంవద్ద సాంబయ్య, వినోద్ కుమార్ లను అదుపులోకి తీసు కొని లారీని పోలీస్ స్టేషన్కు తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి ఎటు వంటి అనుమతులు లేకుండా అక్రమంగా మండలానికి ఇసుకనుతరలిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు 18 నవభూమి:** తెలంగాణ ధీరత్వానికి, ప్రతీక, బడుగు వర్గాల, ఆత్మగౌరవ పతాక, సామాజిక- రాజకీయ సమానత్వమే, మూల సూత్రంగా, గోల్కొండను ఏలిన, తొలి బహుజన చక్రవర్తి, శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని, గౌడ సంఘం, గ్రామస్తులు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేయడం జరిగింది,,, వారిని తలుచుకుంటూ వారికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి వెంకటేశ్వర్లు, గుణగంటి శ్యామ్ కుమార్, వడ్డెబోయిన, చెన్నారావు, యాసరపు వెంకటేశ్వర్లు, పరస రాఘవులు, పానుగంటి రాఘవులు, పంది రామకృష్ణ, గాజుల రాంబాబు, మారగాని రవి, పెద్ద గౌండ్ల సతీష్, పామర్తి నరసింహారావు, గుండు నాగు, సింగ్ శ్రీను, చిట్టిబొమ్మల నరసింహారావు, (బాబు ) వంగల వేణు, గంధం పుల్లారావు, పంది గోపి, పానుగంటి శివ, మల్లెల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# మొగరాలగుప్ప గ్రామంలో ఘనంగా బోనాల జాతర





**ములకలపల్లి ఆగష్టు 18 నవభూమి:** మండలంలో మొగరాల గుప్ప గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతల బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మహిళలు, యువకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఎంతో ఘనంగా బోనాల జాతరను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టా ఐశ్వర్యాలతో, పాడి పంటలు పండాలని, సంవత్సర కాలమంతా వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామదేవతలకు నీళ్ల పోసి మొక్కులు చెల్లించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బోనాల జాతరకు గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఆసక్తిగా పాల్గొని బోనాల పండుగను జరుపుకోవడంతో గ్రామం మొత్తం పండగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిసారి గోపయ్య కొండ్రం పోతురాజు కీసరి వెంకటేశ్వర్లు, రాములు, గడ్డం బాబు తానం వెంకటేష్ మరియు యూత్ కమిటీ సభ్యులు, మహిళలు కీసరి వెంకటలక్ష్మి, గడ్డం వెంకటమ్మ, కిసారి వెంకటమ్మ కిసారి కృష్ణకుమారి, కీసరి చిట్టెమ్మ, నాగమణి, కొడిమే వెంకట్టమ్మ, గడ్డం సీతమ్మ, కొండ్రు రాజమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పీజీ కళాశాలలో టెక్ స్కై జాబ్ మేళ








**ఖమ్మం, నవభూమి, ఆగస్ట్ 18 :** నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో విద్యార్థులకు ఐటీ హబ్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టెక్ స్కై ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. మేనేజర్ సైదేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ సమక్షంలో నిర్వహించిన ఈ ఎంపికులకు పీజీ, బీపీఈడి కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరు కాగా విడతల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి నైపుణ్యం, అర్హతలు కలిగిన పలువురిని రిక్రూటర్లుగా ఎంపిక చేశారు. వీరికి స్థానిక ఐటీ హబ్ లో చివరి దశ ఎంపికలు ఉంటాయాన్ని సెలక్ట్ అయిన వారికి తమ కంపినిలో ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు మేనేజర్ సైదేశ్వర్ తెలిపారు. యూకే, యూఎస్ఏ లోని సాఫ్ట్ వేర్ కంపెనీలకు అనుసంధానం గా వీరి విధులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి ఉపాధి కల్పించేందుకు తమ కళాశాలలో ప్లేస్ మెంట్ నిర్వహించిన టెక్ స్కై యాజమాన్యానికి ప్రిన్సిపల్ రవికుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సేల్స్ మెన్ సమీర్, హెచ్ ఆర్ లు రవితేజ, దుర్గాప్రసాద్, పృథ్వి, అనుదీప్, సురేష్, హసీనా, హరికృష్ణ,, కళాశాల అధ్యాపకులు లక్ష్మీ హరిత, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 21న ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా

■ సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పిలుపు



**గుండాల ఆగస్టు 18 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆగస్టు 21న ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, ఆ పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు నిధులు లేక పారిశుద్ధ్య పనులు మురికి కాలువలు శుభ్రం చేయక, గ్రామాల్లో వీధిలైట్లు పెట్టక గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయని వారన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో శానిటేషన్ చేయించక, మురికి కాలువలు శుభ్రం చేయించక దోమలు పెరిగిపోయి దోమ కాటికి గురై అనేక మంది ప్రజలు విష జ్వరాల బారిన పడి హాస్పటల్ పాలు అవుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇవ్వాలని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి పారిశుద్ధ్య శానిటేషన్ తదితర పనులు చేయించాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కొరకు ఆగస్టు 21న గుండాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, పూనెం మంగయ్య, పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ ఆజాద్, వూకె బాబు, ఎట్టి రాంబాబు, సనప కిసెందర్, కుంజ కృష్ణ, ధరావత్ వాగ్యా, చీమల రమేష్, పూనెం ప్రభాకర్, ఈసం నాగేష్, మోకాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోల్ టాక్స్‌ను రద్దు చేయాలి

■ కేవలం చింతకాని మండలానికే పోల్ టాక్స్ కట్టడం ఏంటి

■ విలేకరుల సమావేశంలో కేబుల్ ఆపరేటర్లు



**చింతకాని నవభూమి, ఆగస్టు 18:** కేబుల్ ఆపరేటర్ లు పోల్ టాక్స్ ను కట్టే విధానం రద్దు చేయాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి దమ్మలపాటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు మండల కేంద్రమైన చింతకానిలో కేబుల్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా దమ్మలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం చింతకాని కొణిజర్ల మండలాలలో మాత్రమే కేబుల్ ఆపరేటర్ ద్వారా పోల్ టాక్స్ కట్టాలని విద్యుత్ శాఖ అధికారులు ఒత్తిడి చేయడం పేనుభారంగా మారిందన్నారు అంతే కాకుండా ప్రభుత్వ జీవో ప్రకారం మాకు ఎటువంటి పోల్ టాక్స్ కట్టొద్దని జీవో ఉందని అయినా గాని విద్యుత్ శాఖ అధికారులు నిత్యం పోల్ టాక్స్ కట్టాలని తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో ప్రభుత్వం టీ ఫైబర్ బ్రాడ్బ్యాండ్ ద్వారా 350 రూపాయలకే సేవలు ఇంటింటికి అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ముందు పోవాలంటే కేబుల్ ఆపరేటర్ల పై పెనుబారం తగ్గించాలన్నారు ప్రస్తుతం విద్యుత్ శాఖ అధికారులు 100% పోల్ టాక్స్ కట్టాలని లేని పక్షంలో కనెక్షన్ తొలగించడం జరుగుతుందని వారు చెప్పటం ఏంటని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చోరువచూపి కేబుల్ ఆపరేటర్లపై ఉన్న పోల్ టాక్స్ ను రద్దు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం చింతకాని అధ్యక్షులు కందిమల్ల కృష్ణారావు ,ఇనుకుల అనంతరెడ్డి, తిరుపతి వెంకయ్య ,కోటపాడి రామదాసు దమ్ములపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నానో రకాల ఉత్పత్తులు రైతులకు ఎంతో మేలు



**బూర్గంపాడు ఆగస్టు 18 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన సోము ఆదిరెడ్డి అనే యువరైతు నానో పెస్టిసైడ్స్ వాడటం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అంటున్నారు. ఇటీవల యూరియా కరువు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న వేళ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా బాటిల్ ను వాడటంతో చక్కని ఫలితాలు వస్తున్నాయని నేటితరం యువతకు మంచి సందేశాన్ని అందిస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఫర్టిలైజర్స్ అగమ్య గోచరంగా మారిన వేళ అందని దానికోసం ఎదురు చూసి కాలాన్ని వృధా చేసే దానికంటే కొత్త పరిజ్ఞానంతో మార్కెట్లో చలామణిలో ఉన్న నానో రకాలైన నానో యూరియా నానో డిఏపి మొదలగు పెస్టిసైడ్స్ వాడుట వలన రైతుకు సులభతరం ఎంతో లాభదాయకంగా ఉంటుందని అంటున్నారు. ఒక నానో డిఏపి 1లీటర్ ధర రూ.600 ఉండగా, అదే డీఏపీ ఫర్టిలైజర్ 50 కేజీల సంచి ధర సుమారు 1500 రూపాయలుగా ఉంటుంది. ధరలో నానో తో పోలిస్తే రెండు రెట్లు అధికం కాబట్టి రైతు సోదరులారా మేల్కొని నానో వినియోగాన్ని అవలంబించుకోవాలని వృధా ఖర్చులను తగ్గించుకొని అధిక లాభలు సాధించాలని అంటున్నారు. ఒక నానో యూరియా బాటిల్ ధర రూ.220 లుగా, అదే 45 కేజీల యూరియా సంచి రూ.270 ఉంటుంది. పాత పద్ధతులైన ఫర్టిలైజర్స్ మందులు వెదజల్లడం ద్వారా వాతావరణ మార్పుల కారణంగా మొక్కకు సరైన పోషకాలు అందక,మొక్క గ్రహించలేక, ఫర్టిలైజర్స్ వృధా అయ్యి రైతు నష్టపోయే అవకాశాలు ఉన్నందున పలుమార్లు ఫర్టిలైజర్స్ అధిక సంఖ్యలో వాడాల్సి ఉంటుందని అంటున్నారు.నేటితరం రైతులకు సలహాలతో కూడిన మెలుకువలు తెలుపుతున్నారు. నానో పెస్టిసైడ్ పిచికారితో మొక్కకు కిరణజన్య సంయోగాక్రియ అధిక సంఖ్యలో జరిగి మొక్క బలంగా, దృఢంగా ఏర్పడి మొక్కకు కావలసిన పోషకాలు మెండుగా లభిస్తాయని రైతులు వృధా ఖర్చులను తగ్గించుకొని ఆదాయ మార్గాలను అవలం బించుకోవాలని ఈ సందర్భంగా రైతులకు వివరిస్తున్నారు. తాను నానో ఫెస్టిసైడ్స్ వాడుతున్నట్టు తెలుపుతూ వాటి పనితీరు రైతుకు చాలా ఆదాయాన్ని చేకూర్చేలా ఉంటుందని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై విచారణ చేపట్టాలని మంత్రికి వినతి



**టేకులపల్లి ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి :** 2024 ఫిబ్రవరిలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని సోమవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పి ఆర్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి. వెంకటేశ్వరరావు, బి. రవిలు టేకులపల్లి మండలం కోయగూడెంలో కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో అతిపెద్ద సంఘముగా చెప్పుకుంటున్న ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రతిపక్ష బీ ఆర్ ఎస్ పార్టీ ద్వారా, ఇతర ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కోట్లాది రూపాయల డబ్బులు అందాయని ఆ నగుదును ఎన్నికల్లో విచ్చలవిడిగా పంపిణీ చేశారని, మద్యం సరఫరా చేశారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వీటిపై నిఘా వర్గాల ద్వారా విచారణ చేపట్టాలని కోరామన్నారు. అదేవిధంగా గతంలో ఎప్పుడూ కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ఇంత కలుషితం చేయలేదని, ఉపాధ్యాయ వర్గం అంటే అందరికీ ఆదర్శప్రాయంగా ఉండేదని, అదేవిధంగా ఎన్నికలు కూడా ఆదర్శప్రాయంగా ఉండాలని చెప్పి ఆ విధమైన ఆదర్శప్రాయమైన ఎన్నికలు నిర్వహించకుండా చేసిన అభ్యర్థుల్ని, సంఘ నాయకత్వంపై తప్పనిసరిగా నిఘా వర్గాల ద్వారా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తగు చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట భద్రత

- జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు
- అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ
- మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు

**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్టు 18 :** ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం వలన ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు. ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా వాటిలో 225 మంది మృతిచెందగా 526 మంది గాయపడ్డారని వివరించారు. ఇందులో 150 ద్విచక వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారని అడిషనల్ డిసిపి తెలిపారు.










# యూరియా కొరత... రైతులు కలత

- అన్నదాతలకు యూరియా కరువు
- యూరియా కొరతతో రైతు కుదేలు
- తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లో తనిఖీలు శూన్యం

**బూర్గంపాడు ఆగస్టు 18 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర యూరియా కొరకు రైతులు బారులు తీరారు. యూరియా నిలవలు తక్కువగా ఉన్నందున అధికారులు చేసేదేమీ లేక ఒక్కో రైతుకు ఒక యూరియా సంచి, ఒక నానో యూరియా బాటిల్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం. పది ఎకరాలు సాగు చేస్తున్న రైతుకు ఒక యూరియా సంచి ఎటు సరిపోతుందని లబోదిబోమంటూ అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న రైతన్నలు. ఇక బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లోని యూరియా నిల్వలను యూరియాకు మంచి డిమాండ్ ఉండటంతో దారి మళ్లించి జేబులు నింపుకుంటున్న ఆగ్రోస్ యాజమాన్యాలు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న సంబంధిత అధికారులు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల ఆవశ్యకత, ప్రాముఖ్యత రైతులకు తెలవకపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తున్న ఆగ్రోస్ నిర్వాహకులు. ఇక యూరియాను రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందా అంటే అవుననే సమాధానాలు



బలంగా వినిపిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడిన ఈ దశబ్ద కాలంలో రైతులు ఎన్నడూ చూడని యూరియా కరువును చూడటం ఇదే తొలిసారని రైతులు వాపోతున్నారు. యూరియా కొరతతో రైతు నాటిన పంట పొలాలకు నత్రజని లోపించడంతో రైతుకు దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందటున్నారు. రైతులకు అందించే యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవడంతో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు దీనంగా యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. యూరియా కొరతకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఊహించినంత ఫలితం లేకపోవడంతో రైతులు దివాలా తీస్తున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో యూరియా నిలవలు లేకపోవడంతో రైతులు కలత చెందుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి చొరవ తీసుకొని రైతన్నకి కావాల్సిన యూరియాను సరఫరా చేయాల్సిందిగా ఈ సందర్భంగా అన్నదాతలు కోరుతున్నారు.

# జీవనజ్యోతి చర్చ్ ఆధ్వర్యంలో బట్టలు, భోజనాలు ఏర్పాటు చేసిన పాస్టర్ బ్రైనాడ్







**దమ్మపేట ఆగస్టు 18 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పోసుకుంట గ్రామంలో అశ్వరావుపేట కు చెందిన జీవనజ్యోతి సంఘం పాస్టర్ బ్రైనాడ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు బట్టలు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. పాస్టర్ బ్రెయిన్డ్ మాట్లాడుతూ సంఘం ద్వారా ఎటువంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని నిత్యం ఇటువంటి కార్యక్రమాలు చేస్తూనే ఉంటాం పేద ప్రజలకు బట్టలు పంపిణీ భోజనాలు ఏర్పాటు చేయడం అనేది మంచి కార్యక్రమమే ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీవనజ్యోతి సంఘం ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా పూసుకుంట ప్రజలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మా అవసరతను మరియు ఆకలిని తీర్చిన జీవనజ్యోతి చర్చి సంఘం సభ్యులకు పాస్టర్ బ్రైనాడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ శాంత కుమార్, మరియు తడికమళ్ళ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలవ్యానును ఢీ కొట్టిన లారీ



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు18 :** మండలకేంద్రం ఎర్రుపాలెంలోని సాయి బాబా గుడి వద్ద సోమవారం పాలవ్యాను ను లారీ ఢీకొట్టిన సంఘటన జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు రోడ్డుపై ఉన్న గుంటలను తప్పించే క్రమం లో సాయిబాబాగుడి సమీపంలో ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సంఘటన లో ఎటువంటి ప్రమాదంజరగలేదు. లారీకి పాలవ్యానుకు పాక్షికంగా కొద్దిపాటి నష్టం జరిగింది. లారీ క్లీనర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదఘటనతెలిసినస్థానిక ఎస్సై రమేష్ బాబు వెంటనేసంఘటన స్థలానికిచేరుకొని ప్రమాదానికిగల కారణా లనుఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకొని వాహనాలను నడపాలన్నారు

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

**కొత్తగూడెం ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు. అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండాలపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.

ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ మరియు శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









# సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ లోనీ నోవా బంకేట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జల సత్యరాజ్ గౌడ్, భూత్కూరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, శ్యామ్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం

### పిఈటి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి



**కొత్తగూడెం ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి:** కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి పాఠశాలలో పిఈటి గా విధులు నిర్వర్తిస్తున్న లకావత్ చంద్రమ్మ మండల స్థాయి జూనియర్ స్థాయి క్రీడా పోటీల సమావేశానికి ఎంఆర్సి చంద్రుగొండలో హాజరై తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో దురదృష్టవశాత్తు యాక్సిడెంట్ కి గురి అయ్యారు. తలకు తీవ్ర గాయాలతో ఖమ్మం స్తంభాద్రి హాస్పిటల్లో జాయిన్ అయ్యారు. డాక్టర్స్ సర్జరీ చేయాలని, అందుకు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది. ఈ వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వం భరించకపోతే ఈనెల 21వ తేదీన చంద్రుగొండలో ముఖ్యమంత్రి పర్యటనను తప్పనిసరిగా అడ్డుకుంటాం అని సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు చందర్ లాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

# ఆశల పెండింగు వేతనాలు చెల్లించాలని వైద్యాధికారికి వినతి పత్రం




**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు18:** ఆశా కార్యకర్తలపెండింగు వేతనాలను వెంటనే చెల్లించాలని మండల సిఐటియు నాయ కులు సగుర్తి సంజీవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశాకార్యకర్తల సమస్య ల పరిష్కారంకొరకు సిఐటియు ఆధ్వర్యం లో ఆశాయూనియన్ రాష్ట్రకమిటిపిలుపు మేరకు మంగళవారం ఆశాలు ధర్నా నిర్వ హించనున్నట్లు బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కు వినతిపత్రంఅందించారు.ఈ సందర్భం గా సంజీవరావు మాట్లాడుతూ సమాన పనికి సమానవేతనంగా 18వేలు చెల్లించా లని,ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన అన్నిహామీల నెరవేర్చాలనిడిమాండ్ తో నేడు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: కార్పొరేటర్ బన్నాల

### అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని ఎన్,జిఆర్ఐ జిఈ క్యాపిటల్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొనీ ప్రత్యేక పూజలు పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్,జిఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆలయం అని ఇక్కడ కోరుకున్న కోరికలు అన్ని నెరవేరుతాయని ఆ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈవో కె,వెంకన్న,ఆలయ చైర్మన్ దిక్కుమల్ల అంజయ్య గుప్తా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,నాయకులు కోకుండా జగన్ రామాంజనేయులు, పాల్గొన్నారు

# వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా అరుదైన దృశ్యాలు

### ఫోటోగ్రాఫర్ తల్లాడ గురిజాల నారాయణరావు





# ముంపు ముంగిట ఎంసీహెచ్

- ఎల్లంపల్లి గేట్లు తెరవడంతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి
- ఆసుపత్రి భవనం చుట్టూ చేరిన వరద నీరు
- రోగులను జీజీహెచ్‌కు తరలిస్తున్న సిబ్బంది



**మంచిర్యాల, నవభూమి,ఆగస్టు18:** జిల్లా కేంద్రం లోని గోదావరి సమీపంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)కు వరద ముప్పు పొంచి ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు 32 గేట్లను తెరిచి రెండు లక్షల పై చిలుకు క్యుసెక్కుల నీటిని అధికారులు దిగువన గోదావరిలోకి వదిలిపెడుతున్నారు. దీంతో గోదావరి ఉగ్రరూపం దాల్చగా ఎంసీహెచ్ భవనం చుట్టూ నీరు చేరింది. దీంతో అక్కడ చికిత్స పొందుతున్న బాలింతలు, గర్భిణిలు బిక్కుబిక్కుమని గడుపుతుండగా వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. 2022 జూలై 13న కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగి మాతా శిశు ఆసుపత్రి మొదటి అంతస్తు వరకు నీటిలో మునిగిపోయింది. దీంతో అప్పటి వరకు అక్కడ చికిత్స పొందుతున్న బాలింతలు, గర్భిణిలను అర్ధరాత్రి హుటాహుటిన స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మళ్లీ గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో అదే సీను రిపీట్ అవుతుందేమోన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రతి ఏటా ఇదే తంతు..**

ఎంసీహెచ్ భవనం గోదావరి నదికి సమీపంలో ఉండడంతో ప్రతి ఏటా నది ఉప్పొంగినప్పుడల్లా ఆసుపత్రి ముంపునకు గురికావాల్సి వస్తుంది. ప్రతి ఏటా ముంపునకు గురికావడం, అందులో చికిత్స పొందుతున్న రోగులను తరలించడం కొన్నాళ్లుగా ఆనవాయితీగా వస్తోంది.

**స్థల మార్పిడితోనే సమస్యకు పరిష్కారం..**

గోదావరి సమీపంలో ఎన్సీహెచ్ భవనం నిర్మించడమే క్షమించరాని నేరంగా ప్రజలు బావిస్తున్నారు. ఆ స్థలంలో గతంలో కలెక్టరేట్ భవనం నిర్మించాలని ప్రతిపాదన వచ్చింది. అప్పుడు సాయిల్ టెస్ట్ చేసిన ఆర్అండ్‌బీ అధికారులు ముంపు ప్రాంతం కావడంతో కలెక్టరేట్ భవనానికి పనికిరాదని తేల్చిచెప్పారు. అయితే కాలక్రమంలో అదే స్థలాన్ని ఎంసీహెచ్‌కు కేటాయించడంపై భిన్నస్వరాలు వినిపించాయి. కలెక్టరేట్ భవనానికి పనికి రాని స్థలం మాతా శిశు ఆసుపత్రికి ఎలా ఎంపిక చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. దీనికి తోడు ప్రతి ఏటా ఆసుపత్రి భవనం తరుచుగా ముంపునకు గురవుతుండడంతో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు చొరవ మేరకు దానిని ఐబీ సమీపంలో నిర్మాణంలో ఉంది. ప్రస్తుత నిర్ణయమే సరైనదని, స్థల మార్పిడితోనే ఎంసీహెచ్ ముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆసుపత్రి భవనానికి అవసరమైన ని?ధులు రూ.350 కోట్లు(సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణాన్ని కలుపుకొని) నిధులు మంజూరు కూడా అయ్యాయి. దీంతో ఆసుపత్రి నిర్మాణం వేగం పుంజుకుంది. 2027 సంవత్సరంలో ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది. ఆసుపత్రి నిర్మాణం త్వరగా జరిగి వైద్య చికిత్స ప్రారంభిస్తే వరద ముంపు నుంచి రోగులకు ఉపశమనం లభించే అవకాశం ఉంది.

**జిల్లా కేంద్రంలో నీట మునిగిన కాలనీలు**

మంచిర్యాలక్రైం/మంచిర్యాల: మంచిర్యాల పట్టణంలో భారీ వర్షాలు కురువడంతో పలు కాలనీలు జలదిగ్బంధం అయ్యాయి. సూర్యనగర్, బృందావన్‌కాలనీ, హమాలీవాడ, అశోక్ రోడ్డు, హైటెక్‌సిటీ, 60ఫీట్ల రోడ్డులో వరద వల్ల జలమయ్యాయి. పలు వీధుల్లో కెనాల్ నిండి ఇళ్లలోకి వరద చేరింది. ముఖ్యంగా సూర్యనగర్ జలమయమైంది. ఎగువన ఉన్న దొరగారిపల్లె చెరువు, పోచమ్మ చెరువులు నిండి మత్తడి పారడంతో ఈ దుస్థితి నెలకొంది. గతంలో 10నుంచి 15 ఫీట్ల కెనాల్ ఉండగా గృహ నిర్మాణాలు చేపట్టి కెనాల్‌ను నాలుగు ఫీట్లకు కుదించడంతో వరద ముంపు ఎదురవుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బృందవన్‌కాలనీ, సూర్యనగర్ చెరువు శిఖం భూములు, బఫర్‌జోన్‌లో ఉండడం వల్లనే ప్రతీ సంవత్సరం ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భారీ వర్షాలు కురిసినప్పుడు వరద పోయేందుకు తగినట్లు కెనాల్‌లు నిర్మించి ముంపు సమస్య పునరావృతం కాకుండా చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మాతా శిశు ఆసుపత్రి వద్ద భారీ వర్షం వల్ల వరదనీరు చేరడంతో ఆసుపత్రికి వచ్చే సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరద వల్ల ఆసుపత్రి ఆవరణలోకి పాములు రావడంతో పలువురు భయభ్రాంతులకు గురయ్యారు.

**బెల్లంపల్లిలో..**

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంతో పాటు మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలకు వరద నీరు చేరింది. కాల్‌టెక్స్ ఏరియాల్లో, రైల్వే స్టేషన్ రోడ్డులో రోడ్డు పక్కన భారీగా వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే రాంనగర్ బ్రిడ్జి పై నుంచి వరదనీరు పోటెత్తడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

**మందమర్రి పట్టణంలో..**

మందమర్రి: మందమర్రిలో సోమవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఆర్టీసీ బస్టాండ్ నుంచి వరద నీరు మార్కెట్ సెంటర్‌లోకి వచ్చింది. దీంతో మార్కెట్ బురదమయంగా మారింది. ఎంటీవీసీ నుంచి కేకే 5 బంగ్లాస్ వరకు వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహించింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్ వద్ద గల పాలవాగు ఉప్పొంగి ప్రవహించింది. స్థానిక పాఠశాలలోకి వరద నీరు చేరింది. అంతేకాకుండా రైల్వేస్టేషన్ సమీపంలోని భాగ్యనగర్ కాలనీలోకి వరద నీరు చేరింది. స్థానిక రెండవ జోన్‌లోని క్వార్టర్లలోకి వరద నీరు చేరింది. స్థానికులు మున్సిపల్ కమీషనర్ రాజలింగుకు సమాచారం అందించడంతో ఆయన చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

సిబ్బందితో నీటిని తొలగింపజేశారు. వరద నీరు ప్రవహిస్తు కాలనీల్లో వార్డు ఆఫసీర్లు సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. పాలవాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఊరు రామకృష్ణపూర్‌లోని పంట పొలాల్లో వరద నీరు చేరింది. కేకే5 గని వెనకాల గల పాలవాగు పొంగడంతో గని అధికారులు వరద ఉధృతిని పరిశీలించారు. ఎటు చూసినా వర్షంతో జన జీవనం స్తంభించిపోయింది. చిన్నా చితక వ్యాపారులపై వర్షం ప్రభావం చూపించి వ్యాపారాలు సాగలేదు. వర్షాల దృష్ట్యా మున్సిపల్ కమీషనర్ ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వ్యాధులు రాకుండా పారిశుధ్య పనులు తదితర చర్యలను తీసుకుంటున్నారు.

మండలంలో సోమవారం కురిసిన వర్షానికి రాపల్లి శివారులోని పంట పొలాలు నీటమునిగాయి. పందిళ్లు వేసిన బీర, కాకర తోటలు నేలకొరిగాయి. మూడు రోజులుగా కూరగాయల తోటల్లో నీరు నిలువడంతో తెగుళ్లభారిన పడి పంట నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఎడతెరపిలేకుడా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి నీరు చేరింది